

పాలకుర్తి : వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## వధూవరులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆశీర్వాదం

పాలకుర్తి/దేవరుప్పుల, మే 21 : పలు గ్రామాల్లో నిర్వహించిన వివాహ వేడుకల్లో బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పాలకుర్తిలోని రెడ్డి గార్డెన్‌లో గాదేపాక శ్రీనివాస్ కుమార్తె వైష్ణవి-అశోక్‌ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే, ఈరవెన్ను గ్రామంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గొనె కర్ణాకర్‌రెడ్డి కుమార్తె మానసరెడ్డి-అనిల్‌రెడ్డి పెళ్లికి కూడా హాజరయ్యారు. ఆయన వెంట మాజీ ప్రజా ప్రతినిధులు నల్లానాగిరెడ్డి, పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎఫ్‌ఎస్‌సీఎస్ చైర్మెన్ బొబ్బల అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, మాచర్ల ఎల్లయ్య, పాము శ్రీనివాస్, కడ్దూరి సంపత్, అనుముల నర్సయ్య, ఎడవెల్లి కృష్ణ, గాదేపాక శ్రీనివాస్, గర్వందుల మల్లేశ్, జోగు గోపీ ఉన్నారు. దేవరుప్పుల మండలం కోలుకొండకు చెందిన బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు చిక్కుడు శ్రీకాంత్ తమ్ముడు శ్రీధర్ వివాహం కీర్తితో జరుగగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించి, కానుకలు అందజేశారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, కొల్లూరు సోమయ్య, కోతి ప్రవీణ్, బోనగిరి యాకస్వామి, గ్రామ అధ్యక్ష,కార్యదర్శులు గనుపాక ఎల్లేశ్, భాషంపల్లి సతీశ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు నలుగురు పరుశరాములు, అరుణ్ ఉన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



కొడకండ్ల : అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

కొడకండ్ల/పాలకుర్తి/దేవరుప్పుల, మే 21 : కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపల్లి, రామన్నగూడెం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి శంకుస్థాపన చేశారు. రామన్నగూడెంలో రూ.80లక్షలు, లక్ష్మక్కపల్లిలో రూ.60 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. అలాగే, లక్ష్మక్కపల్లిలోని చెన్నూరు రిజర్వాయర్ పనులను పరిశీలించిన అనంతరం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే, పాలకుర్తి మండలంలోని చెన్నూరులో ఎఫ్‌ఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, బ్యాంక్ ఉద్యోగి పుస్కూరి మధుకర్‌రావు, రైతులు ఉన్నారు. అలాగే, దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పరామర్శించారు. నల్లకుంట తండాలో బానోతు వెంకన్న, కామారెడ్డిగూడెంలో మొలుగూరి శ్యాం, పెదమడూరులో కన్నా యాదగిరి భార్య కన్నా విమల మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు.

## నేటి నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

జనగామ చౌరస్తా, మే 21 : ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు గురువారం నుంచి ఈ నెల 27 వరకు థియరీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఐఈవో కే జితేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం జిల్లాలో మొత్తం 10 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఫస్టియర్, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ ఇయర్ విద్యార్థులకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. కాగా, జిల్లావ్యాప్తంగా ఫస్టియర్‌లో 2,383 మంది, సెకండ్ ఇయర్‌లో 1560 మంది కలిపి మొత్తం 3943 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన వివరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336372

HOUSE FOR SALE

★South East H.No. 35-1-43, 190 Sq.yds. Near Gopalpur Krishnaveni Talent School. Contact Cell: 9908865582.
NTW-337072

WANTED FEMALE TELECALLERS
★Urgent Requirement for Female Tele-Callers in Corporate DSA Office Salary+Incentives etc., Job Location: Hanamkonda. Cont: +91 8886426539.
NTW-7713

PLOT FOR SALE
★హైదరాబాద్ L.B.నగర్‌కు 30 కి.మీ. మహేశ్వరంలో ప్లాట్లు (శ్రీశైలం హైవే) యాదగిరిగుట్ట & నారాయణఖేడ్‌లో ప్లాట్లు కలవు. తక్కువ ధరలో... Cont: 9581478475.
NT-342959

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-33705

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# మెరుగైన వైద్య సేవలందించాలి

- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- ప్రభుత్వ దవాఖాన, మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు పరిశీలన



జనగామ జనరల్ దవాఖానలో రోగి సహాయకులతో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మే 21 : ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానతో పాటు నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనం పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలోని పలు విభాగాలను కలియ తిరుగుతూ చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరించారు. వారికి అందుతున్న వైద్య సేవలు, ఇతర వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. సిటీ స్కాన్ సేవలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. లాప్రోస్కోపిక్, డెంటల్ సేవల్లో భాగంగా రూట్ కెనాల్ సేవలను మరింతగా పెంచాలని సూచించారు. దవాఖానలోని పలు విభాగాల్లోని ఏసీలను పునరుద్ధరించాలన్నారు. వైద్యులు, సిబ్బంది విధుల్లో సమయపాలన పాటించి, రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కళాశాల నిర్మాణం, విద్యార్థుల వసతి గృహాల సముదాయం, పైపు లైన్లు, ప్రహరీ, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్‌రావు, డీఆర్డీవో వసంత తదితరులు ఉన్నారు.

**25న గ్రామ పాలన అధికారుల అర్హత పరీక్ష**

గ్రామ పాలన అధికారుల(జీపీవో) నియామకాల్లో భాగంగా ఈ నెల 25న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో కూడా పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జీపీవోల నియామకాల్లో భాగంగా పూర్వ వీఆర్వో, వీఆర్‌ఏలకు ఆప్షన్ల కింద కింద అవకాశం కల్పించి, వారి నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 97 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఆయా మండలాల పరిధిలో పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునేలా తహసీల్దార్లు సహకరించాలని, వారికి సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇతర సమాచారం కోసం అభ్యర్థులు https//ccla.telangana.gov.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించారు.

**26 నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ**

తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్(తాలిమ్)కు లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 26న ఉదయం 8 గంటలకు జిల్లాలోని యశ్వంతాపూర్ క్రీస్తు జ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో శిక్షణ ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. 50 రోజుల పాటు పని దినాల్లో శిక్షణ తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 225 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వీరంతా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో శిక్షణకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.

**భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి**

రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని సూచించారు. వర్షం కురిసే సమయంలో చెట్ల కింద ఉండొద్దని తెలిపారు. అలాగే, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు తడవకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు తెగిపోకుండా సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## గూడ్స్ రైలు కింద పడి ఒకరికి తీవ్ర గాయాలు

జనగామ చౌరస్తా, మే 21 : జనగామ రైల్వే స్టేషన్‌లో ఆగి ఉన్న గూడ్స్ కిందపడి ఒకరు బుధవారం తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. రఘునాథపల్లి మండలం కోమళ్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్ జనగామ రైల్వే స్టేషన్‌లో ఒకటో నంబర్ ప్లాట్ ఫాం నుంచి రెండో నంబర్ ప్లాట్ ఫారానికి ఆగి ఉన్న గూడ్సు రైలు కింద నుంచి వెళుతున్న క్రమంలో ఒక్కసారిగా రైలు కదిలింది. దీంతో రైలు కింద ఉన్న శ్రీనివాస్ ఎడమ చేయి తెగి తీవ్ర రక్తస్రావం జరిగింది. గమనించిన పలువురు గూడ్స్ రైలును ఆపించి, బాధితుడు శ్రీనివాస్‌ను బయటకు లాగారు. అనంతరం 108కు సమాచారం అందించి చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు.



మృతి చెందిన గొర్రె పిల్లలు

## కుక్కల దాడిలో గొర్రె పిల్లల మృతి

చిల్పూరు, మే 21 : మండల కేంద్రంలో గొర్రెల కాపరి జంగం సంపత్‌కు చెందిన 12 గొర్రె పిల్లలు బుధవారం కుక్కల దాడిలో మృతి చెందాయి. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ రోజు మాదిరిగానే గొర్రెలను మేతకోసం తీసుకెళ్లగా చిన్న గొర్రె పిల్లలను పాకాలోని గుమ్మిలో వదిలేసినట్లు తెలిపాడు. అయితే, గ్రామంలోని 8 వీధి కుక్కలు వచ్చి గొర్రె పిల్లలు ఉన్న గుమ్మిని పక్కకు లాగి పిల్లలను చంపేశాయని ఆవేదన వ్యకం చేశాడు. దీంతో తనకు రూ.80వేల నష్టం జరిగిందని తెలిపాడు. గ్రామంలోని వీధి కుక్కలను నియంత్రించడంలో పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీంతో ప్రజలకు, గొర్రెల పెంపకం దారులకు ఇబ్బందిగా మారిందని, వెంటనే కుక్కలను నివారించే చర్యలు చేపట్టాలని గొర్రెల కాపరులు ఆవుల లింగయ్య, కాసాని గట్టయ్య కోరారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్



ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన సిబ్బందితో డీఈ రాంబాబు

స్టేషన్ ఘన్‌పూర్, మే 21 : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని నివారించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎన్పీడీసీఎల్ ఘనపురం డీఈ(ఆపరేషన్) వై రాంబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘనపూర్ టౌన్ మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటి వరకు గృహ, వాణిజ్య, ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలన్నింటికీ ఎస్ఎస్ 34/160కేవీఏ సామర్థ్యం కలిగిన ఒకటే ట్రాన్స్‌ఫార్మర్ ఉండేదన్నారు. దీంతో ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ఇబ్బందులు ఎదురయ్యేవని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ దవాఖాన, ఏసీపీ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, ఆర్డీవో, తహసీల్దార్, మండల పరిషత్, వ్యవసాయ శాఖ తదితర ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలకు ప్రత్యేకంగా 100 కేవీఏ సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వినియోగదారులకు సరఫరాలో ఎలాంటి అంతరాయం కలిగినా సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఈ పాల్వాయి రణధీర్‌రెడ్డి, ఏఈలు పగిడిముంతల శంకర్, ఆవిరినేని రణధీర్ రావు, ఫోర్మెన్ ఎడ్ల రాజేందర్, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ లకావత్ రామాచారి, లైన్‌మెన్లు వాసం శ్రీధర్, మహ్మద్ అన్వర్ పాషా, అసిస్టెంట్ లైన్‌మెన్ ఉద్దెమర్రి నాగరాజు, అశోక్, శ్రీను పాల్గొన్నారు.

## బచ్చన్నపేట కాంగ్రెస్‌లో గ్రూపు విభేదాలు

- వేర్వేరుగా రాజీవ్ వర్ధంతి నిర్వహణ
- విస్మయం చెందిన కార్యకర్తలు

బచ్చన్నపేట, మే 21 : మండలంలోని కాంగ్రెస్ పార్టీలో విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. మండల అధ్యక్షుడు ఒక వర్గమైతే, సీనియర్ నాయకులు మరో వర్గంగా ఏర్పడడం చర్చనీయాంశంగా మారింది. బుధవారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని వేర్వేరుగా నిర్వహించడంతో ఈ వర్గపోరు బహిర్గతమైంది. ఎవరి వర్గాలు వారే పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో కార్యకర్తలు విస్మయం చెందుతున్నారు. సీనియర్ నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్, జంగిటి విద్యానాథ్, మహత్మాచారి, ఆల్వాల ఎల్లయ్య, పిన్నింటి నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ మసూద్, అమృతరెడ్డి, శ్రీనివాస్, కిష్టయ్య, నర్సిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, రమేశ్, బాబు, బొమ్మెన రాజయ్య, మహేందర్, రాజు, రాము, జహంగీర్, ఎల్లారెడ్డి, ఆంజనేయలు, బడేకోల్ శ్రీనివాస్‌రెడ్డి, షాబోద్దీన్, యాదగిరి, మోహన్, సుధాకర్ తదితరులు ఒక వర్గంగా ఏర్పడి రాజీవ్ వర్ధంతి నిర్వహించారు. కాగా, మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, బాలరాజు, రవి, ఎల్లారెడ్డి, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, వెంకటేశ్, శ్రీనివాస్, శ్రీశైలం, రమేశ్, రాజేందర్, అఖిల్‌మాల మరో వర్గంగా రాజీవ్ వర్ధంతి నిర్వహించడంతో పార్టీ రెండుగా చీలిపోయినట్లయింది. ఏది ఏమైనా నియోజకవర్గంలోనే పెద్ద మండలమైన బచ్చన్నపేటలో అధికార పార్టీ నేతలు రెండు గ్రూపులుగా విడిపోవడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ఏసీల సరఫరాకు టెండర్ల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మే 21 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానకు అవసరమైన ఏసీల సరఫరాకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు అదనపు కలెక్టర్(రెవెన్యూ) రోహిత్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల బిడ్డర్లు రూ.2వేలతో డీడీ తీసి, ఈ నెల 26 నుంచి 31వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు టెండర్ దరఖాస్తులు కలెక్టరేట్‌లో సమర్పించాలని సూచించారు. జూన్ 3న ఉదయం 11 గంటలకు టెండర్ ఓపెన్ చేయనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు పత్రాల కోసం జనరల్ దవాఖానలో సంప్రదించాలని సూచించారు.

# అకాల వర్షం.. తడిసి ముద్దయిన ధాన్యం

- కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఇబ్బందులు
- రోడ్లపై కూలిన చెట్లు



చిల్పూరు : పల్లగుట్టలోని కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం రాశులు

చిల్పూరు, మే 21 : అకాల వర్షంతో ధాన్యం తడిసి ముద్దయింది. మండలంలోని రాజవరం, మల్కాపూర్, నష్కల్, చిల్పూరు, వెంకటాద్రిపేట, పల్లగుట్ట గ్రామాల్లోని ఐకేపీ, పీఎస్‌సీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బుధవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం నీటిపాలైంది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎగుమతి లారీలు రాక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అలాగే, కొన్ని గ్రామాల్లో లారీలు సరిగ్గా రాక, ధాన్యం నింపడానికి బస్తాలు లేక అవస్థలు పడుతున్నట్లు చెప్పారు. కాగా, చిన్నపెండ్యాలలో వర్షంతో జాతీయ రహదారిపై నీరు నిలిచింది. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కాగా, మండల కేంద్రంలోని కొండాపూర్, లింగంపల్లి ప్రధాన రహదారి చౌరస్తాలో సాయత్రం వర్షంతో చెట్టు విరిగి పడింది. దీంతో లింగంపల్లి మాజీ సర్పంచ్ ఎదునూరి రవీందర్ డోజర్ ట్రాక్టర్ సాయంతో రహదారిపై ఉన్న చెట్టును పక్కకు తొలగించి వాహనదారులకు అంతరాయం లేకుండా చేశారు.

**కొడకండ్ల మండలంలో..**

కొడకండ్ల : మండలంలోని పలు గ్రామాల్లో మధ్యాహ్నం వాతవరణం ఒక్కసారిగా చల్లబడింది. పలు చోట్ల వర్షం కురిసింది. మండలకేంద్రంతో పాటు నర్సింగాపురం, పాకాల, రామవరం తదితర గ్రామాలలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షం కురిసింది.



చిల్పూరులో అకాల వర్షానికి ధాన్యం రాశులపై కవర్లు కప్పుతున్న రైతులు



చిల్పూరు : కొండాపూర్ చౌరస్తాలో రోడ్డుపై పడిన చెట్టును తొలగిస్తున్న సిబ్బంది

## గీత కార్మికులకు రక్షణ కవచాలు అందజేత

బచ్చన్నపేట, మే 21 : మండలంలోని కొన్నె, ఇటికాలపల్లి, సాల్వాపూర్, నాగిరెడ్డిపల్లి, రామచంద్రపూర్, బసిరెడ్డిపల్లి, కేశిరెడ్డిపల్లి, బండనాగారం, కట్కూర్ గ్రామాల కల్లుగీత కార్మికులకు బుధవారం బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి రవీందర్, కోఆర్డినేటర్ వెంకటమల్లయ్య ఆధ్వర్యంలో రక్షణ కవచాలు అందజేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, శేఖర్, సురేశ్, వెంకటేశ్, యాదండ్ల పరంధాములు, రమేశ్, రవి, శ్రీనివాస్, బలరాములు, భరత్, తిరుపతి, యాదగిరి, నేరెళ్ల రాజయ్య, దయాకర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు పల్లగుట్ట విద్యార్థి



కుంచల రోహిత్

చిల్పూరు, మే 21 : రాష్ట్రసాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మండలంలోని పల్లగుట్ట ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కుంచల రోహిత్ ఎంపికైనట్లు హెచ్‌ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. మెదక్ జిల్లాలోని తూప్రాన్‌లో ఈ నెల 22 వరకు జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో రోహిత్ పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కుంచాల రోహిత్‌ను పీడీ దేవ్ సింగ్, జిల్లా సాఫ్ట్‌బాల్ బాధ్యులు కొండా రవి, చిల్పూర్ ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఉపాధ్యాయులు అభినందించారు.



బాధిత కుటుంబ సభ్యులకు ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను అందజేస్తున్న మిత్రులు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక భరోసా

జఫర్‌గఢ్, మే 21 : మండల కేంద్రానికి చెందిన కాల్వ రాజు ఇటీవల మృతి చెందగా అతడి 1998-99 పదో తరగతి మిత్రులు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడు రాజు కుమార్తె పేరుపై బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన రూ.50వేల బాండ్ పత్రాలను బాధితులకు అందజేశారు.

## పేదింటి పెళ్లికి వాస్విక్ ఫౌండేషన్ చేయూత

బచ్చన్నపేట, మే 21 : మండలంలోని కేశిరెడ్డిపల్లికి చెందిన తుడుము సంతోష, ఐలయ్య దంపతుల కుమార్తె సుకన్య వివాహంతోపాటు బసిరెడ్డిపల్లికి చెందిన చెప్పాల యాదలక్ష్మి, కనకయ్య కుమార్తె ప్రియాంక వివాహం బుధవారం జరుగగా వారికి వాస్విక్ ఫౌండేషన్ ప్రతినిధులు నిడిగొండ నరేశ్‌కుమార్, నూకల భాస్కర్‌రెడ్డి సహకారంతో ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఆముదాల భూపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, రమేశ్‌రెడ్డి, సూర్యభాయ్, ఆంజనేయులు, బాలరాజుగౌడ్, సాగర్, తిరుపతి, సందీప్, నర్సింగరావు, రమ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

## నవాబుపేట ఆలయానికి రూ.15.06 లక్షల ఆదాయం


లింగాలఘనపురం, మే 21 : నవాబుపేట కోదండరామస్వామి ఆలయానికి అంగడి వేల ద్వారా రూ.15.06లక్షల ఆదాయం చేకూరినట్లు ఈవో లక్ష్మీప్రసన్న తెలిపారు. ఆలయంలో అంగడి ఆధ్వర్యంలో నిర్వహించే ఢక్కా(పశువులను వాహనాల్లోకి చేర్చే మట్టి దిబ్బలు)కు బుధవారం వేలం నిర్వహించగా 156 మంది రూ.వెయ్యి చెల్లించి షెడ్యూల్డ్ ఫారాలు కొనుగోలు చేయగా, వేలంలో ఐదుగురు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. నవాబుపేటకు చెందిన బూడిద సదానందం రూ.10.10లక్షలకు వేలం దక్కించుకున్నట్లు తెలిపారు. గత ఏడాది ఈ వేలం ద్వారా రూ.9.35లక్షల ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే, పగ్గాల విక్రయాలకు వేలం చేపట్టగా నలుగురు పాల్గొన్నారని, రూ.3.36లక్షలకు బంజరకు చెందిన లకావత్ మధుసూదన్ వేలం దక్కించుకున్నారని తెలిపారు. కార్యక్రమాల్లో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి, జనగామ ఉప్పలమ్మ ఆలయ ఈవో కేకే రాములు, సీనియర్ అసిస్టెంట్ చల్ల రాజేందర్‌రెడ్డి, సిబ్బంది మోహన్, రవితేజ , రమేశ్, ఎల్లగౌడ్ పాల్గొన్నారు.



దర్దేపల్లిలో బోనాలతో తరలివెళుతున్న గౌడ కులస్తులు

## ఘనంగా కాటమయ్య ఉత్సవాలు

పాలకుర్తి, మే 21 : గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠమ మహేశ్వర స్వామి ఉత్సవాలు బుధవారం దర్దేపల్లిలో వైభవంగా ప్రారంభమయ్యాయి. గౌడ కులస్తులు కుటుంబాలతో కలిసి బోనాలతో తాటివనానికి వెళ్లి కంఠమ మహేశ్వరుడి జలాభిషేకం చేశారు. ఎల్లమ్మ తల్లికి కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గిరగాని నర్సయ్య, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మదార్, గౌడ పెద్దలు గిరగాని పిచ్చయ్య, గిరగాని సమ్మయ్య, తాళ్లపెల్లి కుమారస్వామి, గిరగాని సుధాకర్, తాళ్లపెల్లి వెంకన్న, ముప్పిడి రాజు, తాళ్లపెల్లి సమయ్య, గిరగాని యాకయ్య, మేరుగు పెద్దాపురం, గిరగాని యాకయ్య, మేరుగు చంద్రయ్య పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్ : మాట్లాడుతున్న భక్త మండలి సభ్యులు

## హనుమాన్ జయంతిని జయప్రదం చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్/రఘునాథపల్లి, మే 21 : స్టేషన్‌ఘన్‌పూర్‌లోని రిజర్వాయర్ కట్ట సమీపంలో హనుమాన్ ఆలయం వద్ద హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించే హనుమాన్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని భక్త మండలి సభ్యులు కోరారు. ఉదయం ప్రత్యేక పూజల అనంతరం 7.30 గంటలకు శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం మహా అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో గోనెల ఎల్లయ్య, గోనెల రాజేందర్, ఇల్లందుల ప్రసాద్, పెసరు సారయ్య, ముక్దుంపురం కిషోర్, గోనెల ఉప్పలయ్య, గోనెల అనిల్ , పొన్నం రాజయ్య, ముప్పిడి లింగం, గోనెల శివ, గోనెల సాంబరాజు, లింగం పాల్గొన్నారు. అలాగే, రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లిలో గుప్తా ప్రసన్న భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించినున్న వీర హనుమాన్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. సాయంత్రం 4 గంటలకు గ్రామంలో బైక్‌లతో శోభాయాత్ర ప్రారంభమై వెల్డి గ్రామం మీదుగా మండల కేంద్రంలోని హనుమాన్ మం దిరం వరకు కొనసాగుతుందని తెలిపారు.